# శంఖారావంతో ప్రజలకు భరోసా కల్పించనున్న నారా లోకేష్ : టీజీ భరత్



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు శంఖారావం అనే కార్యక్రమానికి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్యఇన్‌లోని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమంతో ఆయన పర్యటిస్తారని చెప్పారు. 40 నుండి 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో లోకేష్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటారన్నారు. ఈకార్యక్రమం ద్వారా తమ పార్టీ కార్యకర్తలు లోకేష్‌కు మరింత చేరువై తమ అభిప్రాయాలు పంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈప్రభుత్వంలో పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రానున్న తమ ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు.

## కాంగ్రెస్‌వి కాలం చెల్లిన ఆలోచనలు

- దేశం విచ్చిన్నమయ్యేలా కాంగ్రెస్ కుట్రలు



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** భారత దేశాన్ని ఉత్తరం, దక్షణం అంటూ రెండుగా విభజింజడానికి కాంగ్రెస్ చేసే కుట్రలు సాగవని, కాలం చెల్లిన ఆలోచన విధానంతో దేశం విచ్చిన్నమయ్యేలా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అరోపించారు. శనివారం కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి భారత ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ల చేసిన అభివృద్ధిని వివరిస్తు 1000 సంవత్సరాలు గుర్తుండే విజన్ అవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నగరూరు మాట్లాడుతూ భారతదేశాన్ని సమస్యల వలయంలో చిక్కుకునేలా కాంగ్రెస్ పాలన సాగించిందని, బిజెపి అంకిత భావంతో విసిత్ భారత్ ఇది ఒక పదం కాదని భారత ప్రధాని ఇస్తున్న గ్యారెంటీ వికసిత్ భారత్ అన్నారు. దశాబ్దాల కాలం పాటు బ్రిటీష్ పాలన స్ఫూర్తిపొంది సమస్యల సుడిగుండంలోకి దేశాన్ని నెట్టిందన్నారు. మన దేశ భూభాగాలను శత్రుదేశాలకు అప్పగించిన ఘనత కాంగ్రెస్‌ది అన్నారు.

# ముస్లీం గర్జనను విజయవంతం చేయండి

- స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న ముస్లీం మైనార్టీలు దుర్భరస్థితిలోనే జీవిస్తున్నారు
- వక్ఫ్‌పరిధిలోని ఆస్తులను పరిరక్షించి పేద ముస్లీంలకు పంపిణి చేయాలి



ముస్లీం మైనార్టీల హక్కుల సాధన కోసం ఈనెల 11వ తేదిన కర్నూలు నగరంలో నిర్వహించనున్న ముస్లీం గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముస్లీం మైనార్టీలకు ముస్లీం మైనార్టీ రైట్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డా.షేక్ మహబూబ్ బాషా పిలుపునిచ్చారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరా లు దాటుతున్నా ముస్లీం మైనార్టీలు దుర్భరస్థితిలో జీవిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన హక్కులను చట్టపరంగా అమలుచేసి అక్రమణకు గురైన ముస్లీం మైనార్టీల ఆస్తులను, వక్ఫ్‌పరిధిలోని ఆస్తులను పరిరక్షించి పేద ముస్లీంలకు పంపిణి చేయాలని డా.షేక్ మహబూబ్ బాషా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 66 వేల ఎకరాలు వక్ఫ్‌బోర్డుకు చెందిన అస్తులు ఉండగా అందులో కేవలం కర్నూలు జిల్లాలో 30 వేల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు ఆయన అరోపించారు. ముస్లీం మైనార్టీలకు విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈనెల 11వ తేదిన కర్నూలు నగరంలోని మున్సిపల్ పాఠశాల మైదానంలో ముస్లీం గర్జన నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గర్జన నిర్వహణకు ఎటువంటి రాజకీయ రంగు లేదని కొంతమంది ఉద్దేశపూర్వకంగా రాజకీయ రంగ పూయడానికి దుష్ప్రచా రం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లీం సోదరులు గర్జనకు తరలిరావాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటివేటర్ స్పీకర్ బ్రదర్ షఫీ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో పలువురు ముస్లీం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :

## ప్రజాసంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే శిల్పా

- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి



**వెలుగోడు, ఫిబ్రవరి10, ప్రభా తవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తూ రాష్ట్రాభివృధ్దే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు అభివృద్ధి పనులను అయన ప్రారంభించారు. బోయరేవుల గ్రామంలో రూ. 23.94లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ఎన్నో సంవత్సరాలు వీధిలో బురదలో ఇబ్బంది పడుతున్నారని గడపగడప కార్యక్రమంలో అయన దృష్టికి కాలనీ వాసులు తీసుకోని రావడంతో అ కాలనీలో రూ.15లక్షలతో సీసీ రోడ్డును ఏర్పాటు చేసి దానిని ప్రారంభించారు. అలాగే రేగడగూడూరు రూ.25.5 లక్షల సచివాలయ 1 భవనాన్ని, 20.80లక్షల నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్‌ను అయన ప్రారంభించారు. రేగడగూడూరు-పెసరవాయి రహదారి రూ.2.86కోట్లతో నిర్మించిన రోడ్డు అయన ప్రారంభించారు. గుంత కందాల గ్రామంలో రూ.20.80లక్షలతో నిర్మించినప్రైమరీ హెల్త్ సెంటర్, రూ.10లక్షలతో నిర్మంచి సీసీ రోడ్డులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మరో వైపు అభివృద్ధి పనులు కొనసాగిస్తుందన్నారు. ఎన్ని అటంకాలు ఎదురు వచ్చి సంక్షేమ పథకాలను సకాలంలో లబ్దిదారుల ఖాతాలో జమా చేస్తూ దేశంలోనే సంక్షేమ పథకాల అమలులో మొదటి స్థానంలో జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారన్నారు. అయా కార్యక్రమాలలో శ్రీశైల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, ఎంపీడీఓ సయ్యద్ ఉమర్, పీఅర్‌ఏఈ శ్రీనివాసులు, ఏఓ పవన్‌కుమార్, కార్యదర్శులు నాగశేషులు, హసన్, వైకాపా మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, షంషీర్ అలి, ఇలియాస్ ఖాన్, అంకిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రమణ, రామిరెడ్డి, ముంతల విజయభాస్కర్‌రెడ్డి, ఏసురత్నం, సుదర్శన్, నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సన్నద్ధతకు ప్రణాళికలు సిద్ధం చేశాం

-జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు



**నంద్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు నివేదించారు. శనివారం ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టరుతో పాటు డిఆర్వో ఎ పద్మజ, అన్ని నియోజకవర్గాల ఈఆర్‌ఓలు కలెక్టరేట్ ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల సమర్థవంతమైన నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించి ఆమేరకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి మొదటి దఫా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రాలన్నింటిలో మౌలిక సదుపాయలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సిద్దంగా ఉండాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో కనీస ప్రాథమిక సౌకర్యాలు ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణి, రవాణా తదితర సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్లుకు సూచించారు. విడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్ లన్ని వెంటనే క్లియర్ చేయాలని ఈఆర్‌ఓలను అదేశించారు. విడియో సర్వే లైన్, స్టాటికల్ సర్వే లైన్, ఎంసిసి తదితర టీంలన్ని బుధవారంలోగ పూర్తిచేయాలని డిఆర్వోను కలెక్టరు అదేశించారు. ఈవిడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీఓలు, నియోజకవర్గ ఈఆర్‌ఓలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిలోకి సీనియర్ మైనార్టీ నాయకుడు..!?

**ఆత్మకూరు ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలో తాజా రాజకీయాల సమీకరణలు ఉపందుకున్నాయి. వైసిపి పార్టీలోకి పట్టణానికి చందిన ఓ మైనార్టీ సీనియర్ నాయకుడు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం, వైసిపి పార్టీ నేతలు నువ్వా నేనా అంటూ పోటీ పడుతున్న మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తన క్యాడర్‌ను కాపాడుకుంటూ పార్టీ కోసం పనిచేస్తూ ముందుకు వెళ్తూన్నారు. ఆశించినంత పదవులు తెలుగుదేశం పార్టీలో రాకపోవడంతో ఆ మైనార్టీ నాయకుడు మరో సరికొత్త నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రజలో చర్చనీయాంశంగా మారింది. వైసిపి పార్టీ అధికారంలోకి వస్తే ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్‌గా తనయుడికి తండ్రికి రాష్ట్ర నామినేటేడ్ పదవులో అవకాశం కల్పించాలని ఒప్పందం చేసుకున్నట్లు అధికార పార్టీలోనే గుస గుసలు మొదలైయ్యాయి.

మైనార్టీ కోటలో టిడిపిలో ఎంఎల్‌ఏ టికెట్ ఆశించిన ఫలితం లేకుండా పోయింది. గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరం ఉంటూ ఆ నేత ద్వంద వైఖరితో నష్టపోతానని బావించిన పార్టీ ఆదిష్టానం ఈ నాయకుడు చెప్పిన మాటలు పట్టించుకోలేదు. గతంలో టిడిపి పార్టీలో ఉంటూ వైసిపికి అనుకూలంగా వ్యవహరించారని పార్టీ పెద్దల దృష్టిలో నిర్ధారణ చేసుకున్నారు. పార్టీ నుంచి సైతం బుజ్జగింపులు లేకపోవడంతో పార్టీ మారేందుకు సిద్దమవుతున్నట్లు మరో సమాచారం. ఆత్మకూరులో ఓ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడంలో అంతర్యం ఇదేనా అంటూ లీకులు చేస్తున్న మైనార్టీ సీనియర్ నాయకుడు అన్నం పెట్టిన పార్టీకే వెన్నుపోటు రాజకీయాలు వ్యవహరిస్తున్నట్లు ప్రజలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేంద్రంలో టిడిపి బిజెపి పోత్తును సాకు చెబుతూ రాజీనామ చేసే అవకాశాలు మెండుగా ఉన్నట్లు ఇంటలిజెన్సీ విభాగం అధికారులు చెబుతున్నట్లు సమాచారం. ఏదిఏమైన్నప్పటికి పార్టీలో అన్ని పదవులు అనుభవించి ఎన్నికల సమయంలో తాను ఆశించిన ఎంఎల్‌ఏ టికెట్ రాకపోవడంతో ఇలాంటి నిర్ణయాలు తీసుకోని పార్టీకి ఉన్న క్యాడర్‌ను దెబ్బతిసే న్యాయకత్వం ఉన్న నేతలు ఇలాంటి తప్పులు చేస్తే ఎలా అని పలువురు రాజకీయాలు, మేదావులు, విద్యావంతులు చర్చించుకుంటున్నారు. ఒకవేళ ఈ నాయకుడు వైసిపిలో చేరితో తెలుగుదేశం పార్టీకి నష్టం వాటిలేది ఏమిలేదంటూ క్రింది స్థాయి నుంచి పై స్థాయి క్యాడర్ వరకు ఎలాంటి ఆసమతి లేకుండా ఎవరు పనులు వారు కొనసాగించుకుంటూ ముందుకు వెళ్తున్నారు.

: టిడిపిలో ఎంఎల్‌ఏ టికెట్ ఆశించిన, భంగపడ్డా నేత
: గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరం
: ఆనేత ద్వంద వైఖరితో నష్టపోతామని బావించిన పార్టీ ఆదిష్టానం
: గతంలో టిడిపిలోఉంటూ వైసిపికి అనుకులంగా వ్యవహరించారని నిర్ధారణ
: పార్టీ నుంచి సైతం బుజ్జగింపులు లేకపోవడంతో పార్టీ మారేందుకు సిద్ధం
ఆత్మకూరులో జరిగే ఆ సమావేశంలో అంతరయం ఇదేనా అంటూ లీకులు
: టిడిపి, బిజెపి పోత్తును సాకు చూపుతూ నిర్ణయం తీసుకునే అవకాశం
: వైసిపి అధికారంలోకి వస్తే కుమారిడికి మున్సిపల్ చైర్మన్, తండ్రికి నామినేటేడ్ పదవులో అవకాశం కల్పించాలి

# జగన్‌రెడ్డి అరాచకాలపై నారా లోకేష్ పూరించిన నాధమే "శంఖారావం"

కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన నాలుగు సంవత్సరాల 9 నెలల కాలంలో రాష్ట్రంలో కొనసాగించిన అరాచకాలపై నారా లోకేష్ పూరించిన నాధమే "శంఖరావం"మని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు వెల్లడించారు. శనివారం ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరవాత విపరితమైన పన్నుల భారం నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల, నిరుద్యోగ యువత నిరాశ నిస్పృహతో రోడ్డుపాలుకావడం, గంజాయి వంటి వాటికి బానిసలు కావడం, అనునిత్యం మహిళలపై అత్యాచారాలు, ప్రతిపక్ష నాయకులపై దాడులు, అక్రమ అరెస్టులు, కూల్చివేతలు వంటి అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు ఎన్నోరకాలుగా ఇబ్బందులకు గురయ్యారని వారికి మనోధైర్యాన్ని కల్పించేందుకే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుండి యువగళం పాదయాత్ర ప్రారంభించి 3123 కిలోమీటర్ల కొనసాగించి పట్టణాల్లో గ్రామాల్లో తిరిగి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించారన్నారు. శంఖారావం ద్వారా బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ హామి కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తు ప్రతి ఇంటికి చెరువవుతారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు లోకేష్‌కు మద్దతుగా నిలబడి శంఖారావం ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మహిళలను తక్కువ చేసి మాట్లాడితే రాజకీయ భవిష్యత్తు కొల్పోతారు

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి




- ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చి అక్కచెల్లెమ్మలకు జగనన్న ఆసరాగా నిలిచారు...
- కెఇ శ్యాంబాబు భారతీయ సంస్కృతి గురించి అవగాహన లేకుండా మహిళలను వ్యక్తిగతంగా విమర్శలు చేస్తే మహిళలే ఓటుతో బుద్ది చెప్తారు...

**వెల్దుర్తి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :** మహిళలను తక్కువ చేసి మాట్లాడితే రాజకీయ భవిష్యత్తు కొల్పోతారని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కెఇ శ్యాంబాబును ఉద్దేశించి మాట్లాడారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో వైకెపి ఏపిఎం చంద్రశేఖర్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాల కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవి వెల్దుర్తి ఎంపిపి బొమ్మన సరళారవిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, వైకాపా నాయకులతో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే శ్రీదేవి వెల్దుర్తికి చేరుకోగానే ఏపిఎం చంద్రశేఖర్, గ్రామైఖ్య సంఘం పొదుపు మహిళలు పూలబోకె అందించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా వెల్దుర్తి మండలంలోని 847 సంఘాలకు, 8561 సభ్యులకు నాలుగో విడత వైఎస్సార్ ఆసరా రూ.4.94కోట్ల రుపాయల చెక్‌ను విడుదల చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పొదుపుమహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ 2019లో ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం పొదుపు మహిళలకు రూ.25,571 కోట్ల అప్పును అధికారంలోకి రాగానే 4 విడతలుగా విడుదల చేస్తానని సిఎం వైఎస్ జగనన్న చెప్పిన మాట ప్రకారం నేడు అమలుపరుస్తూ అక్కచెల్లెమ్మలకు ఆసరాగా నిలిచారన్నారు. పత్తికొండ నియోజకవర్గంలోని పొదపు సంఘాల మహిళలకు దాదాపుగా రూ.73కోట్ల రుపాయలను అక్కచెల్లెమ్మలకు చెల్లించామన్నారు. ఇటీవల కెఇ శ్యాంబాబు తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ తన ఐదోతనం గురించి మాట్లాడడం జరిగిందన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి భాధ్యత

**కర్నూలు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** బాలల హక్కుల పరిరక్షణలో అధికారులంతా భాగస్వా మ్యం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన (ఎస్సిపిసిఆర్) సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు, కర్నూలు పట్టణంలో జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ నందు కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం, ఉమ్మడి జిల్లాల స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగాలు, కార్మిక శాఖ, విద్యా శాఖ, పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ అభి వృద్ధి శాఖ, బి.సి.వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు మరియు చైల్డ్ హెల్ప్ లైన్-1098, బాలలతో కలిసి పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులుతో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సమన్వయంతో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ రోహిణీ గారి ఆధ్వర్యంలో జరిగిన ప్రాంతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన అనంతరం వీరు మాట్లాడారు. 4 జిల్లాల్లో ఇటీవల కాలంలో నమోదైన బాలకార్మిక కేసులు ఎన్ని, వీరికి ప్రభుత్వం అందిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్ పై ఎటువంటి చర్యలు చేపట్టారు, లబ్ది పొందిన వారి పూర్తి వివరాలపై కార్మిక శాఖాధికారులు నుండి ఆరా తీశారు. అలాగే ఈ 4 జిల్లాల్లో గత రెండేళ్లుగా జరిగిన




బాల్య వివాహాల కేసులు ఎన్ని నమోదు జరిగాయి, పోలీసులు ఎన్ని ఎఫ్ ఐఆర్‌లు బుక్ చేశారు, ఎంత మంది బాలికలను తిరిగి బడి లో చేర్పించారు బాల్య వివాహాల చట్టంపై ఎన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టారో చర్చించారు, అలాగే కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో బాలల హక్కుల ఉల్లంఘనలు ఏ రూపంలో జరుగుతున్నా యి, విద్యా శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్-1098 విభాగం, స్త్రీ, శిశు సంక్షేమశాఖలు సమన్వయంతో ఎలా

## జగన్‌రెడ్డి అరాచకాలపై నారా లోకేష్ పూరించిన నాధమే శంఖారావం

:- తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు, టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



**ఆదోని, పిబ్రవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల కాలంలో కొనసాగించినటువంటి అరాచక పాలనపై నారా లోకేష్ పూరించిన నాధమే శంఖారావం అని తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు, టిడిపి ఇంచార్జ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడులు అన్నారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతమైన పన్నుల భారం, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల, ఎక్కడ చూసినా నిరుద్యోగ యువత నిరాశ నిస్పృహతో రోడ్డు పాలు కావడం, గంజాయి వంటి వాటికి బానిసలు కావడం, అనునిత్యం మహిళలపై జరుగుతున్న హత్యాచారాలు, పన్నుల భారం, ప్రతిపక్ష పార్టీల నాయకులపై దాడులు, అక్రమ అరెస్టులు, కూల్చివేతలు వంటి అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురయ్యారని వారికి మనోధైర్యాన్ని కల్పించేందుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గత ఏడాది జనవరి 27న కుప్పం నుండి యువగళం పాదయాత్ర ప్రారంభించారన్నారు. సుమారు 3123కి.మీలు కొనసాగించి రాష్ట్రంలోని ఎన్నో గ్రామాలు, పట్టణాలలో తిరిగి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలరన్నారు. అయితే వారి యువగళం పాదయాత్ర సందర్భంగా కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించలేకపోయినందున ప్రస్తుతం రాష్ట్రంలోని 120అసెంబ్లీ నియోజకవర్గాల్లో 40నుండి 50రోజుల పాటు రోజుకు మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో శంఖారావం పేరుతో ప్రచారానికి 11వ తేదీన శ్రీకారం చుట్టనున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొనను్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటారన్నారు. శంఖారావం ద్వారా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి చేరువవుతారని తెలిపారు.

2లో

# నేడు శ్రీమత్ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినం....



**గడివేముల, ఫిబ్రవరి10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేముల గ్రామంలో వెలిసిన శ్రీమత్ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృతునామ సంవత్సరం మాఘ శుద్ధ విదియ ఆదివారంనాడు ఆత్మార్పణ కార్యక్రమం ఉంటుందని భక్తులందరూ ఉదయం 9 గంటలకు సీతారామాంజనేయస్వామి ఆలయం వద్దకు రావాలని గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి.మధుసూదనగుప్త పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ ఆలయం నుంచి ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, ఆర్యవైశ్య యువతీ, యువకులు ఊరేగింపుగా అమ్మవారి శాలకు చేరుకుని, అమ్మవారి ఆత్మార్పణ దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

**– వాసవీమాత చరిత్ర :** పెనుగొండ నగరంలో కుసుమ శ్రేష్ఠి అనే ఉత్తముడు నివసించేవాడు. ఆయన సతీమణి కౌసుంబి సుగుణాల రాశి. పెళ్లయ్యి చాలాకాలం దాకా సంతానభాగ్యం కలుగలేదు. అందుకని కుసుమశ్రేష్ఠి యాగం చేశారు. యాగానికి సంతసించిన ఉమామహేశ్వరిదేవి హోమగుండంలో ఉద్భవించి రెండు ఫలములను ప్రసాదించి కౌసుంబిని భుజించమంది. ఆ ఫలములను భుజించిన కౌసుంబి పది నెలలో ఒక ఆడబిడ్డ, ఒక మగబిడ్డను కవలపిల్లలను ప్రసవించింది. పిల్లల జాతకలను గణించి చూసిన జ్యోతిష్యులు ఉమామహేష్వరి అంశంతో జన్మించినందువల్ల ఆడశిశువుకు వాసవీ అని, విష్ణు అశంతో పుట్టిన మగశిశువుకు విరుపాక్షుడని నామకరణం చేయమని చెప్పారు. కుసుమశ్రేష్ఠి వారి సలహా మేరకు నామకరణం చేశారు. చూసిన వారందరూ ప్రశంసించేలా పిల్లలను పెంచారు కుసుమశ్రేష్ఠి. వాసవీ విరుపాక్షలు యుక్తవయస్సు లయ్యారు.

ఆ సమయంలో ఉత్తరాది నుంచి దక్షిణాధికి విజయాత్ర చేస్తూ తన రాజధానికి తిరిగి వెళ్తూ ఆంధ్ర రాష్ట్రానికి వచ్చాడు రాజు విష్ణువర్ధనుడు. అలా వెళ్తున్నప్పుడు కుసుమశ్రేష్ఠి ఇంటిముందు నిల్చున్న అపురూప సౌందరయ్యవతి వాసవిని చూశాడు. అప్సరసలా ఉన్న వాసవీని రెప్పవాల్చక చూస్తూ నిలబడిపోయాడు. మంత్రిని పిలిచి వెంటనే పెనుగొండకెళ్లి కుసుమశ్రేష్ఠిని కలిసి వాసవీని పెళ్లి చేసుకోవడానికి అతని అనుమతి తీసుకొని రమ్మని పంపాడు విష్ణువర్ధనుడు. మంత్రి రాజు చెప్పిన విషయాన్ని కుసుమశ్రేష్ఠికి తెలియజేయగా అయ్యా మేము వైశ్యులము. క్షత్రియ కులానికి చెందిన రాజుతో వియ్యమందుకోలేము. ఇది అసాధ్యం కుసుమశ్రేష్ఠి ఆయన నిర్ణయం తెలుసుకుని ఆగ్రహించిన రాజు వాసవితో తన పెళ్లికి అంగీకరించకపోతే ఆమెను గాంధర్వ వివాహం చేసుకోవడానికి కూడా వెనుకాడనని తెలపమని మంత్రిని మళ్లీ రాయబారానికి పంపాడు విష్ణువర్ధనుడు. దీంతో పెనుగొండ ప్రజలు అయోమయంలో పడ్డారు. ఇదిలా ఉండగా వాసవీని తీసుకెళ్లి వివాహం చేసుకోవడానికి విష ్వర్ధనుడు సైన్యంతో పాటు పెనుగొండకు బయలుదేరాడు. ఊరి ప్రజలకు ఈ విషయం తెలిసింది. ఈ వివాహాన్ని అంగీకరించమని కుసుమశ్రేష్ఠి అభిప్రాయంతో ఏకీభవించిన ప్రజలు ఈ వివాహం జరగకూడదంటే వాసవీ అగ్నిప్రవేశం చేయాలన్నారు. రాజుకు భయపడి అగ్నిప్రవేశం చేయడానికి ప్రజలు కూడా ముందుకు వచ్చారు. కుమార్తెను కలిసి ఆమె అభిప్రాయం తెలపమన్నాడు కుసుమశ్రేష్ఠి తండ్రి... అంబిక అంశమైన నేను మానవ మాత్రులను వివాహమాడలేను. అందుకే ఈ జ్యోతిష్యులు ఆనాడే నాకు కన్యక అని మరోపేరు కూడా పెట్టారు కదా.. అగ్నిప్రవేశం చేయడానికి నాకు అభ్యంతరం లేదు. అలా చేసినా నాకేం కాదు మీరు దిగులు చెందకండి అని వాసవి తండ్రికి పరమేశ్వరిలా దర్శనం ఇచ్చి అందరూ ఒకేసారి అగ్నిప్రవేశం చేయనక్కర్లేదు. ఒక్కో కుటుంబం నుంచి ఒక్కొక్కరు చేస్తే చాలని అన్నది. వాసవీ తల్లిదండ్రులతో పాటు అగ్నిగుండానికి మూడు ప్రదక్షిణలు చేసింది. అందరూ అగ్నిగుండంలోకి దూకి ఆహుతయ్యారు. వాసవీ కూడా అగ్నిగుండంలోకి దూకగా ఆమెను తాకిన అగ్నిజ్వాలలు శాంతించాయి. అంబిక తన విశ్వరూపాన్ని చూపింది. ఈనాటి నుంచి మీ కులదైవంగా ఉండి నిరంతరం మిమ్మల్ని కాపాడతాను. నన్ను ఆరాధించి పూజించిన వారు అష్ట ఐశ్వర్యాలు పొందగలరు.. నన్ను కాపాడడం కోసం అగ్నికి ఆహుతి అయినవారందరూ మోక్షం పొందుతారని తెలిపింది వాసవి. విష్ణువర్ధనుడు పెనుగొండ నగరం సరిహద్దుల్లోనికి ప్రవేశించాడు. వాసవీ అగ్ని ప్రవేశం చేసిందని తెలిసి దిగ్భ్రాంతి చెందాడు. ఆ సమయంలో భద్రకాళి ప్రత్యక్షమై రాజును తన ఖడ్గంతో సంహరించింది. విష్ణువర్ధనుడి మరణం గురించి తెలిసిన అతని కుమారుడు రాజరాజ నరేంద్రుడు కుంగిపోయాడు. తగని కోరిక వల్ల తన తండ్రి ఆ అంబిక చేత సంహరించబడ్డాడని తెలుసుకున్నాడు. పెనుగొండకు వెళ్లి వాసవీ విరుపాక్షుడిని కలిసి క్షమాభిక్ష పెట్టమని ప్రార్థించాడు. విరుపాక్షుడిని పెనుగొండకు రాజుగా పట్టాభిషేకం చేశాడు.

## జనసేన టిడిపి ప్రభంజనాన్ని ఏవరు అడ్డుకోలేరు

**– వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి కూటమికి 136 సీట్లు**



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జనసేన టిడిపి కూటమి ప్రభంజనం వీస్తుందని ఏవరు అడ్డువచ్చినా ఈసునామీకి తట్టుకోలేరని, ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి కాలం చెల్లిందని ఇంటికి పోవడానికి పెట్టా బేడా సర్దుకోవాలని రాష్ట్ర జనసేన పార్టీ నాయకుడు, సినీనటుడు ఫృద్విరాజ్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల జనసేన పార్టీ కోసం మెగా సైన్యం అధ్వర్యంలో జనసేన పార్టీ కార్యక్రమం నిర్వహించారు. సినిమా యాక్టర్ ఫృద్విరాజ్‌తో పాటు అభిమాన సంఘాల రథసారధి రమణ స్వామి నాయుడు షేక్ జానీ బాషా, చింతా సురేష్‌బాబు, జనసేన నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త విశ్వనాథ్, జనసేన నాయకులు పిడతల సుధాకర్, పబ్బతి రవికుమార్, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టిడిపి నాయకులు ఎవి సుబ్బారెడ్డి, రాష్ట్ర దూదేకుల సంఘం నాయకులు డా.బాబన్ ప్రముఖ న్యాయవాది, మాజీ లీగల్‌సెల్ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు ఎన్ఎండి ఫిరోజ్‌తో పాటు పలువురు టిడిపి, జనసేన కార్యకర్తల సమావేశంలో పట్టణ శివారులో ఉన్న ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అన్నివర్గాలను మోసం చేసిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని సర్వేలు టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని 136 సీట్లు గెలుచుకుంటాయన్నారు. ఈగెలుపును ఏవరు అడ్డుకోలేరని పేర్కొన్నారు.నియంత పాలన కొనసాగుతుందని దాన్ని అంతం చేసి మార్పుకు శ్రీకారం చుట్టేందుకు జనసైనికులు మెగా అభిమానులు ముందుకు వచ్చి నంద్యాల నుంచి మార్పుకు శ్రీకారం చుడదామని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంటు ఎన్నికల్లో జనసేన టిడిపి అభ్యర్థుల గెలుపు తథ్యమని అవినీతి ప్రజాప్రతినిధులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన కార్యకర్తలు, వేలాది మంది యువకులు పాల్గొన్నారు.
)

## మహిళలు అన్నిరంగాల్లో ఆర్థికంగా రాణించాలి

**క్రిష్ణగిరి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలి అని సెర్ప్ సి.ఇ.ఓ ఇంతియాజ్ అన్నారు.శ నివారం మండల పరిదిలోని పొదుపులక్ష్మి సంఘాల గ్రూపులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన పెరటి కోళ్ల కేంద్రంను ఆయన ప్రారంభోత్సవం చేశారు. మహిళలు అని ్న రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.మహిళలు ఆర్థిక ప్రగతి సా దించిననాడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.చిన్న కుటీర పరిశ్రమలు,పొట్టేళ్ళ,కూరగాయల వ్యాపారం వంటి వాటికి గ్రామైక్య సంఘాల ద్వార ఆర్థికంగా చేయూత నిస్తామన్నారు.పెరటి కోళ్లు పెంచుకునే వారికి రూ 40వేలు ఇస్తారన్నారు.కోళ్లను ఇస్తామన్నారు.దీనిని విడ తల వారీగా కట్టుకోవాలన్నారు.దీని వలన ఆదాయం పొంది వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధిలోకి వస్తాయన్నారు.ఈ అవకాశాలను మహిళలందరు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ పి.డి సలీమ్‌భాషా,హైపర్ పి.డిశ్యాంకుమార్,మండలవెలుగు ఏ.పి.యమ్ మహేశు,మరియు సిబ్బంది పాల్గొన్నారు

**వెల్దుర్తిలో:** వెల్దుర్తి పట్టణంలోని రామళ్లకోట రోడ్డులో ఉన్న పెరటి కోళ్ల ఫారం షెడ్‌ను పరిశీలించారు.పెరటి కోళ్లను పెంచుకొని మహిళలు ఆర్థికంగా వృద్దిలోకి రావాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్థుర్తి వెలుగు ఏ.పి.యమ్ చంద్రశేఖర్ వెలుగు సిబ్బంది పాల్గోన్నారు.

## మోడీ విధానాలు దేశ ప్రజానీకానికి ప్రమాదం

**పత్తికొండ, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** మోడీ విధానాలు దేశ ప్రజానీకానికి ప్రమాదమని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య అన్నారు.శనివారం స్థానిక చదువుల రామయ ్య భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16వ తేదిన దేశవ్యాప్తంగా చేపడుతున్న గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.మోడీ నిర్ణయాలు దేశ ప్రజానీకానికి ప్రమాదకరమని దానికి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక రైతు వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మికులను,రైతులకు పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలు,మతోన్మాద విధానాలు వల్ల కార్మికులు,ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు.మోడీ ఐదేళ్ల పాలనలో దేశవ్యాప్తంగా 3లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారని ఆరోపించారు.మోడీ తీసుకున్న నాలుగు లేబర్ కోడ్‌ల కారణంగా నేడు పరిశ్రమల్లో సంపాదన సృష్టి ంచే కార్మికులకు ఏ హక్కు లేని బానిసలుగా మార్చారన్నారు.కేంద్ర,రాష్ట్ర సంస్థల్లో 23లక్షల పోస్టులు ఖాళీగా ఉన్న దేశంలో యువతియువకులు ఉద్యోగాలులేక నిరుద్యోగులుగా ఉండిపోయారని ఆయన అన్నారు.రైతులు,కార్మికులు,సంఘటిత,అసంఘటిత రంగాల్లోని కార్మికులు ఈనెల 16న చేపట్టే బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కారన్న,రాజసాహెబ్,నాగేంద్రయ్య,పెద్దఈరన్న,ఉమామహేశ్వరరావు, రామనాయుడు, మద్దిలేటి,పరమేష్,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధుల్లో కేజీల ప్రకారం అమ్ముకుంటున్న రైతులు



**గోనెగండ్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** గత ఇరువై రోజులుగా ఉల్లి ధర తగ్గుముఖం పట్టింది.దీంతో సాగు చేసిన రైతులు లభోదిబోమంటున్నారు. కర్నూలు మార్కెట్ లో క్వింటం ధర రూ.500 నుంచి రూ.800లకు ధర పలుకుతుంది. అయితే సరసరి మీద ఉల్లి పంట రూ.600 మించి మార్కెట్‌లో ధర పలకడం లేదని రైతులు వాపోతున్నారు.మార్కెట్‌కు పోతే కనీస ధర కూడా పలకక పోవడంతో పాటు రవాణ ఖర్చులకు కూడా రావని,తలచి ఇక చేసేది లేక రైతులు పొలాల దగ్గరనే వ్యాపారులకు క్వింటం ధర రూ.500 నుంచి రూ.800 వరకు విక్రయిస్తున్నారు.మరి కొంతమంది రైతులు ఆటోలలో ఉల్లి బస్తాలను వేసుకోని గ్రామాలలోని వీధుల్లో తిరుగుతూ రూ.100 ఆరు కేజీల ప్రకారం అమ్మకాలు జరుపుతున్నారు.50కేజీల బస్తా రూ.450 అమ్ముతున్నారు.ఈ ఏడాది దిగుబడి కూడా సగానికి పడిపోయింది.ఎకరంలో 300 బస్తాలు దిగుబడి రావాల్సి ఉండగా 200 బస్తాలకు మించి రాలేదని రైతులు తెలిపారు.కష్టపడి పండించిన పంటను వీధుల్లో తిరుగుతూ కేజీ ప్రకారం విక్రయించుకోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు .గోనెగండ్ల మండలంలో దాదాపు 5000 ఎకరాల్లో ఉల్లిని సాగు చేశారు.ఎకరానికి ఖర్చు దాదాపు రూ.80వేల నుంచి రూ.90వేల వరకు వచ్చిందని,అయితే అప్పులు తీరే పరిస్థితి కూడా లేదని అన్నారు. –ఃగిట్టుబాటు ధరలేక వీధినపడ్డాం–ఃఖాసీం ఉల్లి రైతు గోనెగండ్ల ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేదు.దీంతో చేసేది లేక ఆటోలలో వీధుల్లో తిరిగి రూ.100కు ఆరు కేజీల ప్రకారం అమ్ముకుంటున్నాం.మార్కెట్ లో ధర పూర్తిగా పడిపోయింది.ప్రభుత్వం స్పందించి ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించాలి.

## నేడు వాసవీ అమ్మవారి ఆత్మార్పణం కార్యక్రమం

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త;** పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో వెలిసిన శ్రీ వాసవీమాతకు ఆదివారం ఆత్మార్పణం కార్యక్రమం ఉంటుందని ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ప్రకాష్, సెక్రటరీలు వేణుగోపాల్, రాంప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక వాసవీమాత ఆలయంలో అమ్మవారికి చీరలతో ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి పారాయణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారు అగ్నిలో ప్రవేశం చేసిన రోజు సందర్భంగా అమ్మవారి ఆత్మార్పణం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఉదయం 5 గంటలకు వాసవీమాలధారులకు ఇరుముడి, 6 గంటలకు 108 కలశాలతో ముత్తైదువులచే ఊరేగింపు, పల్లకిలో అమ్మవారి ఊరేగింపు, 8 గంటలకు వాసవీ మాలధారులచే వాసవీమాత హోమం, 9 గంటలకు సామూహిక కుంకుమార్చన, మహిళా మండలిచే 12 గంటలకు మహా మంగళహారతి, 1 గంటకు అన్నప్రసాదం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు ఆర్యవైశ్య మహిళా మండలి ప్రెసిడెంట్ మిరియాల సరస్వతి, సెక్రటరీ వి.త్రివేణి, ట్రెజరర్ కోట్ర పుష్పలత, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌వి కాలం చెల్లిన ఆలోచనలు

(మొదటి పేజీ తరువాయి)

ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు, కోశాధికారి లోకేశ్వరయ్య, మండల అధ్యక్షులు బెస్తా ఈరన్న, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణయాదవ్, మాదన్న, తిమ్మప్ప, కృష్ణదానం, వెంకటయ్య ప్రసాద్, సాంబశివరావు, సత్యరాజు, శివ,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి అరాచకాలపై నారా లోకేష్ పూరించిన నాధమే శంఖారావం

**(మొదటి పేజీ తరువాయి)** జగన్‌రెడ్డి ప్రభుత్వంలో భాదితులుగా మారిన అన్నివర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారన్నారు. జగన్‌ను ఇంటికి పంపనున్న లోకేష్‌కి రాష్ట్ర ప్రజలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు మద్దతుగా నిలబడి శంఖారావం ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మహిళలను తక్కువ చేసి మాట్లాడితే రాజకీయ భవిష్యత్తు కొల్పోతారు

**(మొదటి పేజీ తరువాయి)** రాజకీయంగా పార్టీపరంగా విమర్శలు చేయడం కాకుండా మహిళలను తక్కువ చేసి మాట్లాడితే రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు.భారతీయ స ంస్కృతి,సంప్రదాయాలు,మహిళల ఆచారాలపై అవగాహన లేకుండా మహిళ అని చూడకుండా మాట్లాడితే మహిళలే రాబోవు ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు.తన భర్త ఉంటే రాజకీయంగా భవిష్యత్తు ఉండదనే దురుద్దేశ్యంతో కుట్ర పన్ని అంతమొందించింది ఎవరో ప్రజలందరికి తెలుసన్నారు.దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలకు అనుగుణంగా నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజలకు సేవచేస్తూ ప్రతిపక్ష నాయకులకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తీవ్ర స ్వరంతో మాట్లాడారు.అదేవిధంగా వెల్దుర్తి పట్టణంలోని వెంకటరమణ ఆచారి కుమారుని వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీదేవి వైకాపా నాయకులతో కలిసి హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపిపి బొమ్మన సరళారవిరెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, తహశీల్దార్ అనంత ఆచారి,ఎంపిడిఓ శివశంకరప్ప,వైకెపి ఏపిఎం చంద్రశేఖర్,పిఆర్ ఏఇ సురేంద్రనాథ్‌రెడ్డి,, ఎస్సై వైకాపా యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,వైకాపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి,నార్లాపురం సర్పంచ్ కోటిరెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి,బుక్కాపురం శంకర్‌రెడ్డి,వెంకటనాయుడు,అల్లుగుండు శ్రీరాంరెడ్డి,జి.యస్.ఆరిఫ్, రాజు,దేవరాజు,డేవిడ్,గోవర్ధనగిరి జయరాముడు,బోగోలు కమలాకర్,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,అధికారులు, వైకెపి సిసిలు, సిబ్బంది,గ్రామైఖ్య సంఘం,పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి భాధ్యత

**(మొదటి పేజీ తరువాయి)** వీటిని ఎలా అధిగమిస్తున్నారో కూలంకషంగా చర్చించారు, అలాగే మరిన్ని బాలల హక్కులు వారి సంక్షేమంపై ప్రభుత్వ శాఖల సహకారం, నిరాసక్తత వ్యక్తపరుస్తున్న అధికారుల వివరాలు సేకరించారు, ఇటువంటి అధికారులు తప్పనిసరిగా సహకరించాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు.

## జల యజ్ఞం ముమ్మరం..కోసిగి వాసుల సంబరం..

**:–భూగేని చెరువు నుండి కోసిగికి ఫిల్టర్ నీరు..**

**:–పైపు లైను పనులు ప్రారంభించిన మురళీమోహన్‌రెడ్డి..**



**కోసిగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** వేసవిలో మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు చేపట్టిన జలయజ్ఞం కోసిగి వాసులకు సంబరంగా మారిందని చెప్పవచ్చు.. పులికనుమ ప్రాజెక్టు ప్రధాన సరఫరా పైప్‌ల నుండి కోసిగి భూగేని చెరువులోకి నీటిని మళ్లించి అక్కడి నుండి సమీపంలోని సంప్ ద్వారా ఫిల్టర్ చేయించి కోసిగి వాసులకు మంచినీరు అందించేందుకు మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి చేసిన కృషి సఫలం అయింది.. ఇందులో భాగంగా ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి శనివారం భూగేని చెరువు వద్ద మంచినీటి పైపు లైన్ పనులను ఎంపీపీ లవకుశ ఈరన్నతో కలసి ప్రారంభించారు..గత ఎన్నికల సమయంలో ఎంఎల్ఎ తనయుడు యువనేత ధరణీధర్‌రెడ్డి కోసిగి వాసులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పిన హామీ మేరకు ఈ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.. కాగా ఇంతకు మునుపే విద్యుత్‌పనులు పూరి చేయగా ప్రస్తుతం నీటి సరఫరకు పైపులైను పనులను ప్రారంభించి పిల్టర్ చేయడం జరుగుతోందని మురళీమోహన్‌రెడ్డి తెలిపారు.. ఈ పనులు పూర్తి అవుతే వెంటనే కోసిగి ప్రజలకు మంచినీరు పుష్కలంగా అందించబడుతుందని తెలిపారు..కావున ప్రజలు ఈ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ముఖ్యంగా భూగేని చెరువు సమీపంలో ఎలాంటి అపరిశుభ్రత కలిగించరాదని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరు మల్లికార్జునరెడ్డి, వైకాపా నాయకులు జగదీష్‌స్వామి, నాడిగేని వీరేష్, భీమ, బుళ్లీ నరసింహులు, షౌకత్అలీ, బసిరెడ్డి, హోళగుందకోసిగయ్య, సంజిపోగు రాజేష్, బండ్ల గోవిందు, ఎరుకల లక్ష్మన్న, బెంగి అయ్యప్ప, శివారెడ్డి, కొరివినాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

## డిఎస్‌పిగా పదోన్నతి పొందిన దేగల ప్రభాకర్‌ని సన్మానించిన కప్పట్రాళ్ల వాసులు



**దేవనకొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని సిఐడి కార్యాలయంలో డిఎస్‌పిగా పదోన్నతి పొందిన దేగల ప్రభాకర్‌ని కప్పట్రాళ్ల వాసులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు. గతంలో జిల్లా ఎస్‌పి ఆకె రవికృష్ణ ఐపిఎస్ ఉన్నప్పుడు కప్పట్రాళ్ల గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. తానా స్త్రీశక్తి భవన్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారన్నారు. తానా ద్వారా అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటు అందించారన్నారు. ప్రస్తుతం గ్రామంలోనే సెట్రీస్ ద్వారా రైతుల కోసం అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో గ్రామాన్ని తానా వారితో కలిసి సందర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ,చింతమాను రవికుమార్,చింతమాను శివలింగప్ప పాల్గొన్నారు.

## తుగ్గలి,క్రిష్ణగిరి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

**:– సిపిఎం మండల అధ్యక్షులు శ్రీరాములు**

**తుగ్గలి, పిబ్రవరి 10, ప్రభాతవార్త :** తుగ్గలి,క్రిష్ణగిరి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఎం మండల అధ్యక్షులు శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రమైన తుగ్గలిలోని రెవెన్యూ,వ్యవసాయ శాఖ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని దీంతో మండలంలోని రైతులంతా కదిలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం మండల అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ వర్షాలు లేక పంటలు ఎండిపోయి,నష్టపోయిన రైతులందరికి ఎకరాకు రూ.10వేలు ఇన్‌పుట్ సబ్సీడీ ఇవ్వాలని నష్టపోయిన పంటలకు స్కిల్ ఆఫ్‌ఫైనాన్స్ ప్రకారం పంట భీమా ఎకరాకు రూ.20వేల నుండి రూ.50వేలు ఇవ్వాలన్నారు. తుగ్గలి,క్రిష్ణగిరి మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలన్నారు. రూ.2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరువు తుఫానులతో పంటలు నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## సూపర్ సెవెన్ క్రికెట్ చాంపియన్ ట్రోఫీ ప్రారంభం

**మద్దికెర, పిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో సూపర్ సెవెన్ క్రికెట్ చాంపియన్‌షిప్ ట్రోఫీ విద్యాసాయి కాలేజీ నందు నిర్వహించడం జరిగింది. ఈ చాంపియన్‌షిప్ ప్రోగ్రాంకు రాష్ట్రంలోని 13జిల్లాల నుండి రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడాకారులందరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసివై పార్టీ జిల్లా సమన్వయసారధి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లోనే కాకుండ చదువులో కూడా ముందుండాలన్నారు. యువత క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ జాబుమేళా నిర్వహించి దాదాపుగా 33వేల ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించి మీలాంటి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి బిసివై పార్టీ ముందుంటుందన్నారు. వీరికి ఆర్థి క సాయంగా రూ.5వేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనిత యాదవ్,మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు,విద్యాసాయి కరస్పాండెంట్ యజ్ఞం మాధవ్,ప్రిన్సిపల్ సునీత, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ తదితరులున్నారు.

## విద్యాసంస్థల్లో సత్యరాజు సేవలు ఎనలేనివి

**:–టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి**

**మంత్రాలయం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మంత్రాలయంలోని విద్యాసంస్థల్లో వైసిపి నాయకులు కీ.శే సత్యరాజు సేవలు ఎనలేనివని టిటిడి పాలక మండలిసభ్యులు వై.సీతారామిరెడ్డి అన్నారు.శనివారం మంత్రాయలంలోని శ్రీ రాఘవేంద్ర జూనియరర్,డిగ్రీ కళాశాల వార్షికోత్స వ వేడుకలకు సీతారామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాక్షించారు.అంతకుముందు సీతారామిరెడ్డిని వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,మల్లికార్జున,ఉప సర్పంచ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిని వీడి టిడిపిలోకి చేరిక..

**తుగ్గలి, పిబ్రవరి 10, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విసిగిపోయి వైసిపిని వీడి టిడిపి పార్టీలోకి తుగ్గలి మండలం రాంపురం గ్రామానికి చెందిన ఆరువ అశోక్,రంగయ్య,నరేంద్ర,వనమాల పురుషోత్తం,శ్రీకాంత్,జనార్ధన్, తలారి రాముడుల 10కుటుంబాలు పత్తికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. వైసిపిని వీడి తెదేపాలోకి చేరిన వారికి కెఈ శ్యాంబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరితో పాటు పలువురు పాల్గొన్నారు.

## అయ్యా సిఎం గారు..మాట తప్పారు మడమ తిప్పారు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అయ్యా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మీరు మాట తప్పారు. ఎన్నికల ముందు పాత పెన్షన్ పునరుద్దరిస్తామని చెప్పి ఇంత వరకు చేయకపోవడం మోసకారి తనానికి నిదర్శనమని ఎస్టీయు రాష్ట్ర నాయకులు గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షులు మౌలాలిలు పేర్కొన్నారు. శనివారం ఎస్టీయు భవన్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో సిపిఎస్‌ను రద్దుచేస్తామని హామి ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక మాట తప్పడం ఉద్యోగులను మోసగించడం కిందకు వస్తుందని అక్షేపించారు. ఉద్యోగులు తమ అవసరాలకు దాచుకున్న భవిష్యనిధి సొమ్మును లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ డబ్బులను మరియు పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయుల చెల్లింపులను ఇంతవరకు చెల్లించకపోవడం దారుణమని, ఉదో ్యగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈపూరి వెంకట గోపాలకృష్ణ, మండల బాధ్యులు రామిరెడ్డి, సోమయ్య, సీనియర్ నాయకులు మనోహర్‌రెడ్డి, ప్రభాకర్, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు రక్తదానం చేయాలి ; డిపో మేనేజర్ మహ్మద్‌రఫిక్



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ఆపద సమయాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని ఆదోని డిపో మేనేజర్ మహ్మద్‌రఫిక్ సూచించారు. ఈ మేరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఏపీపీటీడీ (ఏపీఎస్ఆర్‌టీసీ) డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛందంగా 12 బ్యాగ్స్ (రక్తం) స్థానిక మాతా, శిశు, చిన్నపిల్లల ఆస్పత్రికి ఇచ్చారు. ముందుగా డాక్టర్ హేమకిరణ్, ల్యాబ్‌టెక్నీషియన్‌లు వినోద్, విజయ్‌ల ఆధ్వర్యంలో దాతలకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకోసారి రక్తదానం చేస్తే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. నలుగురికి సాయపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ వేణుగోపాల్, ఎస్‌టీఐ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి ఆశ్రమానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**:–రిలయన్ ్స ట్రస్ట్ సభ్యుల ఔదార్యం**

**మంత్రాలయం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలో ఉన్న జ్యోతి ఆశ్రమానికి హైద్రాబాద్ రిలయన్ ్స ట్రస్ట్ సభ్యులు నిత్యవసర సరుకులు పంపిణీచేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.రిటైర్డ్ సిడిపిఓ మోయర్ర కృషితో ఈ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.వీటితో పాటు విద్యుత్ సామానులు,వాటర్ హీటర్లు,టివి,ఫ్యాన్ ్స,లైట్లు,స్పీకర్లు,ఐరన్‌బాకు ్సలు, బెడ్‌షీట్‌లు,నూతన దుస్తులు తదితర వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు.రిటయన్ ్స ట్రస్ట్ సిబ్బంది సత్యానంద చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది.అడ్వకేట్ మాదన్న రూ.10,000 ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతి ఆశ్రమం ఫౌండర్ ముత్తులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ నందవరం చౌడేశ్వరి మూలవిగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాలు



**బనగానపల్లె, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయ జీర్ణోద్దారణ అనంతరం మూలవిరాట్ విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.ఇందులో భాగంగా అర్చకులు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మూలవిరాట్ విగ్రహానికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు.ముందుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ,కోడలు మేధాశ్రీరెడ్డిలు దేవస్థానానికి వెళ్లి శ్రీ చౌడేశ్వరిమాత మహాకుంభాభిషేక మహోత్స వ ప్రారంభోత్స వ కార ్యక్రమంలో పాల్గొని ప్రతే ్యక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ ఈవో వివిఎన్ రామానుజన్ ఆలయ సాం ప్రదాయాలతో వేదమంత్రోచ్చరణలతో మేళతాళాలతో స్వాగతం పలికారు.అనంతరం పలు పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు.ఈ మహోత్స వ కార్యక్రమాలు ఈనెల 10వ తేద నుండి 14వ తేది వరకు జరగనున్నాయి.ఇందులో భాగంగా ప్రాణప్రతిష్ఠ కార్య క్రమం ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో రుత్వికులు విజయకుమార్ శర్మ,రాజేష్ శర్మ,ఆలయ ప్రధాన అర్చకుడు ప్రదీప్ కుమార్ శర్మ,రామకృష్ణ శర్మ,పవన్ కుమార్ శర్మల మంత్రోచ్చరణల మేళతాళాల మధ ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగా గోపూజా,యాగశాల ప్రవేశం,వాస్తు మండలారాధన,వాస్తు హోమం,మంగళహారతి,వేదస్వస్తి కార్య క్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.ఆయా కార్యక్రమాల్లో

## పార్టీలకతీతంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు



**ఆలూరు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలక తీతంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందిస్తు న్నారని ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్ అన్నారు. శనివారం పట్టణంలోని క్లబ్‌లో జడ్‌పిటిసి ఏరూరు శేఖర్ జన్మదిన వేడుకలను వైకాపా నాయకులు,కార్య కర్తలు,అభిమానులు,స్నేహితులు ,పత్రికా విలేకర్ల మధ్య కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని శ్రేయోభిలాషులు,స్నేహితులు పెద్దసంఖ్యలో తరలివచ్చి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జడ్‌పిటిసి ఏరూరు శేఖర్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ,ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా విలేకర్లు పాల్గొన్నారు.

## హైకమాండ్ ఆదేశిస్తే ఆలూరు ఎమ్మెల్యేగా పోటీ

**:- డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్రనాయుడు**



**దేవనకొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** హైకమాండ్ ఆదేశిస్తే కాంగ్రెస్ పార్టీ తరుపున ఆలూరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్రనాయుడు అన్నారు. శనివారం విజయవాడ ఆంధ్ర రత్న భవనం నందు మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు,మాజీ ఎమ్మెల్యే ఈశ్వరరావుల సమక్షంలో ఆలూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చెయ్యడానికి దరఖాస్తు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం ఇస్తే పార్టీ గెలుపు కోసం నిరంతర శ్రామికుడినై కృషి చేస్తానని తెలిపారు. ఆలూరు నియోజకవర్గం నందు రైతుల సమస్యలు,బడుగు,బలహీన వర్గాల సమస్యలపై మరియు రాయలసీమ నీటి ప్రాజెక్టుల కోసం,యువతకు ఉద్యోగాల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

## 50వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన డిఎస్‌సి 6100నోటిఫికేషన్ వెనక్కి తీసుకుని 50వేల ఉపాధ్యాయుల పోస్టులు రాష్ట్రవ్యాప్తంగా భర్తీ చేయాలని అలాగే అప్రెంటీస్‌షిప్ విధానాన్ని రద్దు చేయాలని పిడిఎస్‌ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్,డిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధణాపురం ఉదయ్,పిడిఎస్‌ఓ డివిజన్ కార్యదర్శి శివలు డిమాండ్ చేశారు. శనివారం డిఎస్‌ఎఫ్,పిడిఎస్‌ఓ విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో సాయికాలేజ్ నుండి భీమాసర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో 25వేల మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పడం జరిగిందని కానీ కేవలం 6100డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసి మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ అని అనడం భాదాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది నిరుద్యోగులు కన్నీరు కారుస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. నాలుగున్నరేళ్లు అవుతున్నా కనీసం 25వేలు మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా డిఎస్‌సి అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని 25వేలు మెగా డిఎస్‌సి నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఎఫ్,పిడిఎస్‌ఓ డివిజన్ నాయకులు గోవిందు,అధ్యక్షుడు వంశీ,ప్రధాన కార్యదర్శి రఘు,ఉపాధ్యక్షుడు నవీన్,గిడ్డయ్య,నితిన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ఔదార్యం



**వెలుగోడు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** దాదాపు మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కర్నూలు వైద్యశాలలో చికిత్సపొంది కోలుకొని తిరిగి వచ్చిన టిడిపి కార్యకర్త వెల్డింగ్ షాప్ మహేష్‌గౌడును టిడిపి నాయకులు ఆయనను పరామర్శించి రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔద్యార్యాన్ని చాటుకున్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అన్నారపు శేషిరెడ్డి, మజీ సర్పంచ్ అబ్దుల్‌కలాం, రఘుస్వామిరెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరామిరెడ్డి,భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలోనే అభివృద్ది



**ఆస్పరి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి భాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి జరిగిందని ఆలూరు వైసిపి ఇంచార్జ్ బూస్నే విరుపాక్షి అన్నారు. శనివారం మండల పరిధిలోని కప్పటి, యాటకల్లు,తొగలగల్లు, తురువగల్లు,తంగరడోన గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీలో జగన్ సైనికుడిగా సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలూరు వైసిపి ఇంచార్జ్‌గా ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో ప్రతిఒక్కరిని కలుపుకుని పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. ఏరోజు కూడా పార్టీలో పదవులు ఆశించలేదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతిఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ముందుగా ఆలూరు నియోజకవర్గంలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు మొట్టమొదటి గిఫ్ట్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. అలాగే మండలంలోని గ్రామాల్లో నీటి సమస్య అధికంగా ఉందని రాబోవు రోజుల్లో శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దొరబాబు,ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,ఆలూరు,చిప్పగిరి మండల కన్వీనర్లు పెద్దయ్య,మారయ్య,కుందనగుర్తి నాగప్ప,వైకాపా కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి, సొసైటీ సిఈఓ అశోక్,మాజీ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, నాయకులు దత్తాత్రేయ రెడ్డి,హలిగేర వెంకటరెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు హరికృష్ణ,వైస్ ఎంపిపి రాజన్నగౌడ్,జెసిఎస్ కన్వీనర్ బసవరాజు,సర్పంచ్‌లు శంకరమ్మ, పులికొండ రంగన్న,పెద్దిరెడ్డి,వెంకటేష్,కౌలుట్ల,మసాల ప్రకాష్,కరుణాకర్,శివ,ఈరన్న,సచివాలయ కన్వీనర్ రాజన్న,మునిస్వామి,దస్తగిరి,వెంకటేష్,తొగలగల్లు లక్ష్మన్న,సుదర్శన్,ఓబులేషు,రాఘవేంద్రరెడ్డి,నరసన్న,శివానంద తదితరులు పాల్గొన్నారు.

## నేడు 4వ విడత వైఎస్ఆర్ పథకం కింద స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ



**పగిడ్యాల, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వైఎస్ ఆసరా పథకంలో లబ్ధిపొందిన లబ్ధిదారులకు ఆదివారం ఉదయం 11గంటలకు లబ్దిదారులకు ప్రజాప్రతినిధులచేత చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందనీ ఎపిఎం శ్రీనివాసులు తెలిపారు.శనివారం ఎపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ పగిడ్యాల మండలంకు వైఎస్ఆర్ ఆసరా కింద 757స్వయం సహాయక సంఘాలకు 7574 సభ్యులకు మొదటి విడత రూ.6.82కోట్లు ఇప్పటివరకు మూడువిడతలకు మొత్తం రూ.20.46కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఆదివారం 4వ విడత రూ.6.82కోట్లు మెగా చెక్‌లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మొత్తం 4విడతలకు రూ.27.28కోట్లువైఎస్ఆర్ ఆసరా కింద మహిళాసంఘాలకు అందించడం జరిగిందనీ, అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీఎపిఎం శ్రీనివాసులు తెలిపారు.

## పట్టణంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తాం..



**పత్తికొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో తాగునీటి ఎద్దడి లేకుండ చూస్తామని మాజీ ఎంపిపి ఎస్ నాగరత్నమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని 16వ వార్డు నందు వార్డుమెంబర్ టైలర్ రంగన్న ఆద్వర్యంలో పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీ నిధులతో నూతన పైప్‌లైన్ వేయించి తాగునీటి కొళాయిని వేయించారు. తాగునీటి కొళాయిని మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,సర్పంచ్ కొమ్ము దీపికలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరత్నమ్మ మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండ ఎప్పటికప్పుడు ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో తాగునీటి కొళాయిలు గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసి నీటికొరత లేకుండ చూస్తామన్నారు. ప్రజలు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్ము నెట్టికల్,వార్డు మెంబర్లు పాలబాష,బండి మస్తాన్‌వలి,గుండు మహమ్మద్,కాలాస్తి సుంకన్న,లింగన్న,షేక్షావలి,మేకల రామాంజనేయులు,వాల్మీకి రాష్ట్ర కార్యదర్శి ఆస్పరి నరేంద్ర,చెన్నకేశవ,పల్లె రమణ,వైసిపి నాయకులు సోమశేఖర్,శ్రీరంగడు,చంద్రశేఖర్‌రెడ్డి,పంచాయతీ వాటర్ వర్కర్స్ రంగన్న,బాబు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

**పత్తికొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** పట్టణంలో వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న సౌత్ లెవెల్ ఇండియా టి20 క్రికెట్ పోటీలు శనివారం టౌన్ సిఐ మురళీధర్,ప్రిన్సిపల్ వీరేశప్పలు రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో కరచాలనం చేసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. కావున ప్రతిఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. విద్యార్థులు,యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. మొదటిరోజు కర్నూలు-ఆదోని జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి దాత నూర్ షాదీన్ భాషా,రెండో బహుమతి దాత లక్ష్మన్న,3వ బహుమతి దాత నీలకంఠ,పిడిలు రాజేష్,చందునాయక్,రాము,మైఖేల్,సుంకన్న,వీరేంద్ర,సాదిక్, వీరేష్ పాల్గొన్నారు.

## టిడిపి ముసుగులో ఏపి ఎమ్మార్పీఎస్

**:- రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ ఆర్‌వియల్**



**మద్దికెర,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మండలంలో కొందరు టిడిపి ముసుగు వేసుకుని ఏపి ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని ఎస్‌సి కాలనీవాసుల పట్టాల పంపిణీకి అడ్డుపడడం సమంజసం కాదని ఏపి రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం డిపిఏపి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్‌వియల్,జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎస్‌సిలకు పెద్దపీట ఏ విధంగా వేస్తున్నారో అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మండలంలో ఎస్‌సిలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. జగనన్న కాలనీనందు మొదటగా రోడ్డు వైపు ఎస్‌సిలకి ఇచ్చి తర్వాత ఇతర కులాలకు ఇవ్వాలని సూచించిన మంచి మనసు గల వ్యక్తి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. అలాంటి వారిపై లేనిపోని అపోహలు సృష్టించి డౌన్‌డౌన్ అనడం సరైంది కాదన్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమిని వెనుకబడిన వర్గాల వారి అందరికి పట్టాలు పంపిణీ చేసే అధికారం ఉన్నదన్నారు. ఒక ఎస్‌సి వర్గానికి పంపిణీ చేయాలనేది ఎక్కడా లేదు మండలంలో అన్నతమ్ముడిలా ఎస్‌సిలు ఇతర కులాలు కలిసిమెలసి ఉండడం ఎన్నో ఏళ్ల నుండి చూస్తున్నామని ఎస్‌సి కాలనీ నందు ఎమ్మార్పీఎస్ నాయకులు అంటూ ఒకటి రెండు కుటుంబాలు ఎస్‌సి కాలనీ ప్రజలకు లేనిపోని అపోహలు సృష్టించి ఆ స్థలంలో మీకు కూడా ఇంటి పట్టాలు ఇస్తామని డబ్బులు వసూలు చేసిన ఘనులు ఉన్నారన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్,మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు,బండారు అంజి,మల్లికార్జున,ఖాజావలి,మజ్జురు రామాంజి,గద్దల అంజి,గంధం చంద్ర,బత్తిని హరిప్రసాద్,కవిదాసు,సోము,కవిరెడ్డి గోపాల్,కృష్ణ తదితరులున్నారు.

## డిఎస్‌సి అభ్యర్థులకు అండగా ఏఐఎస్‌ఎఫ్



**హొళగుంద,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** దగాపడ్డ డిఎస్‌సి అభ్యర్థులకు అండగా ఏఐఎస్‌ఎఫ్ ఉంటుందని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ,మండల కార్యదర్శి సతీష్‌కుమార్‌లు అన్నారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మెగా డిఎస్‌సి 23వేల పోస్టులు వెంటనే విడుదల చేయాలని ఈనెల 11వ తేదీన చలో విజయవాడ..సిఎం కార్యాలయం ముట్టడిలో భాగంగా చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లనివ్వకుండ శనివారం పోలీసుల ముందస్తు సమాచారం మేరకు హొళగుంద మండల పోలీసులు ఏఎస్‌ఐ శ్రీనివాసులు శ్రీరంగ,సతీష్ కుమార్‌లను అక్రమ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి సెక్షన్ 149 సిఆర్‌పిసి కింద నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను నాలుగున్నరేళ్లుగా మోసం చేస్తూ వచ్చిందన్నారు. రాష్ట్రంలో 15లక్షలకు పైగా నిరుద్యోగులు డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. శాసనసభ సాక్షిగా ఆనాటి విద్యాశాఖ 23వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబితే నేడు కేవలం 6100పోస్టులు విడుదల చేసి మెగా డిఎస్‌సి అంటూ నిరుద్యోగులను మభ్య పెడుతున్నారన్నారు. అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేసి పూర్తిస్థాయిలో నియామకాలు జరిపే పద్దతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా టీచర్ల పోస్టులు పెంచాలని లేకపోతే రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగులు ఇంటికి పంపించే రిటర్న్ బటన్ నొక్కుతారని హెచ్చరించారు.

## తనపై అసత్య ఆరోపణలు చేయడం తగదు



**పెద్దకడబూరు,ఫిబ్రవరి 10,ప్రభాతావార్త:** వాస్తవాలు తెలుసుకోకుండా తనపై కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కొంతమంది నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ యువనేత రెడ్డి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ తనకు రాజకీయ పార్టీతో సంబంధం లేదనికాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు.తమ కుటుంబం 2007 నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉందని తనఅన్న నరసింహారెడ్డి కాంగ్రెస్ యువజన నేతగా పనిచేశాడని తనకు మంత్రాలయం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తాను ఎక్కడా చెప్పలేదని కెవిపి రామచంద్రరావును కలిసి మంత్రాలయం టికెట్ కొరకు విజయవాడలో ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ఈ విషయం తెలుసుకోకుండా తనకు మంత్రాలయం బాధ్యతలు అప్పజెప్పారని ప్రకటనలు ఇవ్వడం ఏమిటన్నారు.త్వరలోనే కాంగ్రెస్ సీనియర్ నాయకుల సహాయంతో కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి పార్టీకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామన్నారు.కాంగ్రెస్ పెద్దలు తన ధరఖాస్తును పరిశీలించి అవకాశం కల్పిస్తే మంత్రాలయం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసేందుకు సిద్ధమన్నారు.

## పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలి

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని ఎస్‌టియు జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎస్‌టియు భవన్‌లో ఎస్‌టియు ఆదోని డివిజన్ స్థాయి సమావేశం ఆదోని మండల ప్రధాన కార్యదర్శి బి సుధాకర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రామాంజనేయులు మాట్లాడుతూ 2022 పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే 25వేల డిఎస్‌సి అని చెప్పి కేవలం 6100 పోస్టులతో డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయడం సబబు కాదని వెంటనే డిఎస్‌సిలో ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి యంసి సుంకన్న మాట్లాడుతూ 2019లో ఇచ్చిన డిఏ బకాయిలు సిపిఎస్ ఉపాధ్యాయులకు ఇంతవరకు చెల్లించకపోవడం దారుణమని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదోని మండల అధ్యక్షుడు రామకృష్ణ,మండల ఆర్థిక కార్యదర్శి షేక్షావలి,మండల గౌరవాధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి,గంగానాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



**ఆవుకు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఆవుకు పట్టణంలోని ఆగ్రహారం విధికి చెందిన నటువ రవి అనారోగ్యకారణంగా శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న ఆవుకు బలిజ సంఘం ప్రసిడెంట్ అదేశాల మేరకు మృతుని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బలిజ సంఘం వైస్ ప్రసిడెంట్ నీరుకట్టు కృష్ణమూర్తి మాట్లాడుతూ నటువ రవి మరణించడం చాల బాధకరమని బలిజ సంఘం సహాయ సహకారాలు కుటుంబానికి ఉంటాయని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సి వెంకటేష్, దొర్నిపాడు వరప్రసాద్, గుర్రాల రామాంజనేయులు, కె హరిప్రసాద్, బండి ఉపేంద్ర, ఎన్ సురేష్, కొవ్వూరి కళాధర్, మధు కృష్ణ, శివ, జయనాగేంద్ర, మహేష్, వెంకటేష్, రామయ్య, అరవింద్, రమేష్ మరియు బలిజలు పాల్గొన్నారు.

## భావితరాలకు ఉత్తమ భవిష్యత్తును నిర్మిద్దాం



**నంద్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధిః** నవ సమాజ నిర్మాణం కోసం ఓ యువత మేలుకో..నాన్న తెలుసుకో..భావితరాలకు ఉత్తమ భవిష్యత్తు నిర్మిద్దాం రండి కదలిరండి మెరుగైన సమాజం కోసం సైకిల్ ఎక్కుదాం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి పిలుపునిచ్చారు. వేధింపులు, బెదిరింపులు తగ్గాలంటే నారా చంద్రబాబు నాయుడు రావాలి, సామాజిక భద్రత సమాజంలో ఉండాలంటే తెలుగుదేశం పార్టీ రావాలి నాలుగున్నర సంవత్సరాల వైసీపీ పాలన నాటకం ముగించాలన్నారు. ఓటరు మహానుభావులకు సంస్కారం ఉంది కాబట్టి అవేశంతో కాదు కసితిరా ఓటుతో కొట్టు విక్రమార్కుడిలా ఓటు వేసి అక్రమార్కులు తాట తీయ్యి. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో దోపిడిదారుల కోటలను కూల్చుదాం అంటూ పిలుపునిచ్చారు.

## రైతు సమస్యలు పట్టించుకునే ప్రభుత్వం బిజెపి



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** దేశంలో ఆదర్శ గ్రామంగా పేరొందిన పాండురంగాపురంలో రైతన్నలు అభివృద్ధి చేసేవారు ఏవరో ఆలోచించాలని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ డా.అభిరుచి మధు పేర్కొన్నారు. బిజెపి అధిష్టానం అదేశాల మేరకు పల్లెకు పోదాం అనే కార్యక్రమం పాండురంగాపురం గ్రామంలో శనివారం నిర్వహించారు.దేశ రక్షణ కోసం పనిచేసిన 8 మంది మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. దేశవ్యాప్తంగా పాండురంగాపురం గ్రామానికి, గ్రామ రైతులకు మంచి పేరుతో పాటు ఇక్కడి ప్రజలకు మంచి గుర్తింపు తెచ్చారన్నారు. ఫ్రీడమ్ ఫైటర్ యర్రబోలు సుబ్బారెడ్డి లాంటి ఎందరో స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులను చూశామన్నారు. వ్యవసాయంలో మెలకువలు నేరు చ్కొని మంచి పంటలు పండించారన్నారు. కార్యక్రమంలో మేడా మురళీధర్, గురు బ్రహ్మ రామకృష్ణారెడ్డి, స్వాతి, గంగాధర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైలులో కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్



**ఆదోనిసెంట్రల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త;** కేఎస్ఆర్ బెంగళూరు ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్ 16594) రైలులో గత శనివారం రాత్రి ఆదోని పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కర్ణాటక మద్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డారని రైల్వే ఎస్ఐ గోపాల్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పట్టుబడిన మద్యం, నిందితుల వివరాలను ఆయన వెల్లడించారు. ఆదోని పట్టణంలోని న్యూగాంధీనగర్, మహాత్మాగాంధీనగర్ ఏరియాలకు చెందిన హరిజన అంజి, బోయ కృష్ణ, ఈడిగ ఉరుకుందులు రాయచూరులో తక్కువ ధరకు కర్ణాటక 90 ఎం.ఎల్. పరిమాణం గల టెట్రా ప్యాకెట్లు కొనుగోలు చేసి ఆదోనికి రైలులో తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. సదరు వ్యక్తుల నుంచి మొత్తం 1012 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని పంచనామా చేయడం జరిగిందన్నారు. వాటి విలువ రూ.40,480గా ఉందన్నారు. సదరు నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



**బేతంచెర్ల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులు నాలుగేళ్లపాటు నిరీక్షించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తూతూ మంత్రమైన డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసి మెగా డీఎస్సీని ప్రకటించాలని నిరుద్యోగులు సీఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు బయలుదేరుతున్న నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేయడంతో ఉద్యమాలను ఆపలేరని సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్,ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్‌కుమార్‌లు అన్నారు.ఈనెల 11న సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడించేందుకు బయలుదేరుతున్న నిరుద్యోగులను,సీపీఐ,ఏఐఎస్‌ఎఫ్ నాయకులను శనివారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా భార్గవ్,ఉదయ్‌కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో 26వేల ఉపాధ్యాయ పోస్టులు ఉండగా కేవలం 6,100 ఉపాధ్యాయ పోస్టులకు మాత్రమే ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.యుద్ధప్రాతిపదికన 26వేల ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ 11వ తేదిన తలపెట్టిన సీఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమం ఎన్ని అవాంతరాలు సృష్టించిన,అక్రమ అరెస్టులు చేసిన ఉద్యమం మాత్రం జరిగే తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.వారితోపాటు ఏఐఎస్‌ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు భాస్కర్,యల్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## చకా చకా అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపిపి బుగ్గన



**బేతంచెర్ల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో మండలంలోని అభివృద్ధి పనులను ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు చకా చకా అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నారు.శనివారం పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీలో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని,గోర్లగుట్టలో రైతుభరోసా,సచివాలయాలను వారు ప్రారంభించారు.అలాగే పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమీపంలో కాలువలు,సీసీ రోడ్లు,కల్వర్ట్‌లు వేయడానికి భూమిపూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడులేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.అలాగే ప్రతి ప్రభుత్వ సేవ కూడా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు నూతన భవనాలతోపాటు అందుకు సంబంధించిన సిబ్బందిని నియమిస్తూ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే చేరవేయడం జరుగుతుందని వారన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని వారు కోరారు.ఆయా కార్యక్రమాల్లో వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి,ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలి,మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ ఖాజా ఉసేన్,మద్దిలేటిస్వామి చైర్మన్ బి.సీతారామచంద్రుడు,మాజీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి,వాల్మీకి సంఘం డైరెక్టర్ మురళీకృష్ణ,వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దుల సురేంద్రనాథ్‌రెడ్డి,గూని నాగరాజు,వైస్ చైరమ్న్ నాగవెంకటేశ్వర్లు,కౌన్సిలర్లు ముబీనా,చింత నాగిరెడ్డి,కోట్ల మధు,బుగ్గన భాస్కర్‌రెడ్డి,ప్లాట్ల దస్తగిరి,తవిసికొండ సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి,ఖాజా ఉసేన్,డక్కి శేఖర్,మురళీధర్‌రెడ్డి,అధిక సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు,వలంటీర్లు,సచివాలయ సిబ్బంది,వైద్యసిబ్బంది,రైతుభరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలను కించపరిచితే రాజకీయ సమాధి తప్పదు



**క్రిష్ణగిరి,ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** ప్రజాప్రతినిది అయిన మహిళ ఎమ్మెల్యేను అవగౌరవ పరిచి మాట్లాడితే టి.డి.పి నాయకులకు రాజకీయ సమాధి తప్పదని క్రిష్ణగిరి జెడ్.పి.టి.సి కె.యి సుభాషిణి,యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయు ల సమావేశంలో మాట్లాడుతూ జయహో బి.సి సభలో కె.యి శ్యాంబాబు ఇతర టి.డి.పి నాయకులు పత్తికొండ వైసీపీ ఎమ్మెల్యేను కించపరిచి మాట్లాడటం తగదన్నారు.వీరు ఇలాంటి అవాకులు,చవాకులు మాట్లాడితే రాజకీయ సమాది తప్పదన్నారు.అభివృద్ధి ఎక్కడ జరుగలేదన్నారు.అభివృదిపై చర్చకు ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ద మన్నారు.మీరు గతంలో ఏమి చేశారు.మీము చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలి అని సవాలు విసిరారు.ఈ కా ర్యక్రమంలో పత్తికొండ వైస్ మార్కెట్‌యార్డు చైర్మన్ కటారుకొండ మాధవరావు,మండల కో ఆప్షన్ సభ్యులు నక్కషాలు,వైసీపీ నాయకులు అమకతాడు బాలు,తొగర్చేడు రామచంద్రుడు, రామకృష్ణాపురం సుభాష్,జయరామిరెడ్డి,కోయిలకొండ గోవిందరాజులు,శంకరయ్య తది తరులు పాల్గొన్నారు.

## అల్లాడి వీరభద్రుడిని బిజేపి పార్టి నుండి డిస్ మిస్ చేశాం - అబిరుచి మధు



**నంద్యాల, హస్పటల్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** అల్లాడి వీరభద్రుడిని బిజేపి పార్టి నుండి డిస్‌మిస్ చేశామనినంద్యాల అసెంబ్లీ ఇంచార్జి అబిరుచిమధు చెప్పారు. భద్రుడికి బిజేపి పార్టి ఎలాంటి సంబందము లేదని నంద్యాల జిల్లా యస్‌పి రఘువీరారెడ్డికి అబిరుచి మధు డిస్‌మిస్ పత్రాన్ని అందించారు.ఈసందర్బముగా అయన మాట్లాడుతూ కొద్ది నెలలుగా బిజేపి బద్రిరాజకీయల నాయకులు న్యాయవాదులు పోలీసులపై అసభ్యకరమైన పోస్టులు పెడుతూ పార్టికి డ్యామేజ్ చేస్తున్నాడని అన్నారు. ఇలాంటి పోస్టులు చేస్తున్న మద్రాకు మా బారతీయ జనతా పార్టికిఎలాంటి సంబందము లేదని యస్‌పికి పిర్యాలు చేశామని అన్నారు. ప్రజలు కార్యకర్తలు దీనిని గమనించాలని కోరారు.

## వైభవంగా శ్రీ చింతలాముని ,నల్లారెడ్డి స్వాముల 34వ ఆరాధనోత్సవం



**ఆస్పరి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో శ్రీ చింతలాముని,నల్లారెడ్డి స్వాముల 34వ ఆరాధన మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త పార్వతి,గ్రామపెద్దలు తెలిపారు. శనివారం స్వస్తిశ్రీ శుభకృతనామ సంవత్సరం మాఘశుద్ధ పాడ్యమి ఉదయం 6గంటల నుండి విగ్రహాలకు పంచామృతాభిషేకం,8గంటల నుండి ప్రాత:కాల పూజ,9.30గంటల నుండి నవగ్రహ వాస్తు,మృత్యుంజయ హోమం,11గంటల నుండి అష్ట దిక్పాలక బలి,కూష్మాండబలి,12గంటల నుండి శ్రీ గణపతి,శివలింగం,నాగరాజు విగ్రహ కల్పవృక్ష కామధేనువు విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేశారు.12.05గంటలకు మంత్ర విగ్రహ ప్రతిష్ట,12.30కు మహామంగళారతి,తీర్థప్రసాదాలు అందచేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి భజన పోటీల కార్యక్రమం నిర్వహిస్తారు.

**ఆరాధనోత్సవాల్లో ఆలూరు తాలుక ఇంచార్జ్ విరుపాక్షి :-** శ్రీ చింతలాముని,నల్లారెడ్డి స్వాముల 34వ ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకుని వైసిపి ఆలూరు ఇంచార్జ్ బూస్నేని విరుపాక్షి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ,గ్రామపెద్దలు సీతారామిరెడ్డి,పులికొండ రంగన్న,సచివాలయ కన్వీనర్ రాజన్న,గ్రామ నాయకులు మునిస్వామి,దస్తగిరి,వెంకటేష్,పాండు,రంగముని, జడ్‌పిటిసి దొరబాబు,ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,సొసైటీ సిఈఓ అశోక్,కోకన్వీనర్ పురుషోత్తంరెడ్డి,కేశవరెడ్డి,వెంకటరెడ్డి,ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పట్టించుకునే ప్రభుత్వం బిజేపినే-అబిరుచి



**నంద్యాల, ఫిబ్రవరి 10,ప్రభాతవార్తప్రతినిధి :** రైతులను సమస్యలను ఎప్పటికప్పుడు అర్థము చేసుకుని వాటిని పరిష్కరించేది ఒక్క బిజేపి ప్రభుత్వమేనని నంద్యాల అసెంబ్లీ ఇంచారిజ్ అబిరుచి మధు అన్నా రు. శనివారరము పల్లెకు పోదాం కార్యక్రమంలో బాగంగా అదర్శ గ్రామమైన పా ండురంగాపురములో రైతులతో అబిరుచి మదు మమేకమైనారు.అక్కడదేశ రక్షణ కోసం పని చేసిన 8మంది సైనికులను శాలువలు కప్పి సన్మానించారు. ఈసందర్బముగా మదు మాట్లాడుతూ ఇక్కడ పంటు పండించడముతో రైతులు మేటీగా నిలిచారని చెప్పారు.ఇందుకే పాండురంగాపురము వ్యవసాయ ఉత్పత్తుల్లో మేటిగా నిలిచిందన్నారు.ఈ గ్రామంలో దేశం చిత్ర పటములో లికించబడిందన్నారు. ముఖ్యంగా నూతన వంగడాలను ఉత్పత్తి చేయడములో ఇక్కడి రైతులు అదర్శముగా నిలిచారని చెప్పారు.అందుకే ఇది నాటి నుండి నేటి వరకు అదర్శగ్రామంలో చరిత్ర పుటల్లో నిలిచిందన్నారు. ఎక్కడి నుండో ఇచ్చిఇక్కడ స్థిరపడిన రైతులు దేశానికే అదర్శము అయ్యారని చెప్పారు. ఇక్కకి ఫ్రీడం ఫైటర యర్రబోలు సూబ్బారెడ్డి లాంటి ఎందరో స్వాతంత్ర ం కోసం పోరాడిన మహానుబావులు కన్న నేలఅన్నారు. దేశంలో దేశరక్షణ , రైతుల కోసం నిత్యము శ్రమిస్తున్న బిజేపిని అదరించాలని కోరారు. రాబోవు ఎన్నికల్లో బిజేపిని గెలిస్తే రైతులకు మరింత లాభము చేకూరుతుందన్నారు. బిజేపి అదికారముతోకి వచ్చినప్పటి నుండి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిందన్నారు. ప్రపంచ దేశాలు అన్ని మన దేశము వైపు చూసే విదముగా అబివృద్ధి చేవారని చెప్పారు. 500ఏళ్ల ఎదురు చూసిన అయోధ్యను సాదించిన ఘనత బిజేపిదే అన్నారు.

